మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట






# రేటు పెంచి..

- గుడ్ల టెండర్లలో గోల్‌మాల్
- ఒక్క గుడ్డు రూ.6.30కి మించొద్దని నిబంధన
- రూ.6.40 వరకు టెండర్లు
- గతం కంటే సుమారు రూపాయి అధికంగా పెరిగిన ధర
- నాగర్‌కర్నూల్ జిల్లాకు 2.76కోట్ల గుడ్ల అవసరం




**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు15,ప్రభాతవార్త :** విద్యార్థులు బలంగా పౌష్టికంగా ఉండాలనే సదుద్దేశంలో సర్కారు విద్యార్థులకు గుడ్లను అందజేస్తున్నది. అయితే కోడి గుడ్ల సరఫరా టెండర్లలో సర్కారు నిబంధనలను కొంత మంది అధికారులు బేఖాతరు చేస్తున్నారు. టెండర్లలో ఒక గుడ్డు ధర రూ.6.30కి మించొద్దని నిబంధనలు ఉన్నా.. కొందరు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికి ఉమ్మడి పాలమూరు జిల్లాల్లో తెరచిన టెండర్లను పరిశీలిస్తే.. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.6.40, నాగర్‌కర్నూల్‌లో రూ.6.35 చొప్పున కాంట్రాక్టర్లు టెండరు దక్కించుకున్నారు. ఇందులోనే అసలు లాజిక్ ఉంది. గతంలో రూ.5.30 నుంచి రూ.540పైసల వరకు మాత్రమే టెండర్లు కేటాయించారు. స్థానికంగా ఉన్న టెండర్‌దారులను కాదని పెద్ద వ్యాపారులకు అదీ ఎక్కువ ధరకు టెండరు కేటాయించడం వెనక అసలు మతలబు ఏంటని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**కలెక్టర్ చైర్మన్‌గా కొనుగోలు కమిటీలు..**

అంగన్‌వాడీలతోపాటు ప్రభుత్వ విద్యాసంస్థలకు గుడ్ల సరఫరాకోసం ఇటీవల రాష్ట్రప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. అంగన్‌వాడీలు, అన్ని రకాల గురుకులాలు, కేజీబీవీలు, వసతిగృహాలకు కలిపి టెండర్లకు ఆహ్వానం పలికింది. కలెక్టర్ చైర్మన్‌గా.. విద్యా, సంక్షేమ, మహిళా శిశుసంక్షేమశాఖలతో పాటు అన్నివిభాగాలకు చెందిన అధికారులు సభ్యులుగా ఉండే జిల్లా కొనుగోలు కమిటీ(డీపీసీ)లకు ఈబాధ్యతలు అప్పగించింది. ఈఏడాది సెప్టెంబరు ఒకటినుంచి వచ్చేఏడాది ఆగస్టు31 వరకు ప్రతి నెలా 5.38 కోట్ల గుడ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా చేయడానికి గత నెలలోఈ ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోఫికేషన్‌ను సర్కారు జారీ చేసింది. ఆయా జిల్లాల కొనుగోలు కమిటీలు ఈ నెల 21 వరకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి.. సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి కాంట్రాక్టర్లు గుడ్లు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. టెండర్ దారులు కుమ్మక్కై తమకు ఇష్టం వచ్చినట్లు ధరలు వేయకుండా ముందస్తు కటాఫ్ నిర్ణయించింది. ఒక గుడ్డు ధర రూ.6.30కి మించొద్దనే షరతు విధించింది. అయితే.. కొన్ని జిల్లాల్లో కొనుగోలు కమిటీలు దీనిని అతిక్రమించాయి. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. డీపీసీలు జిల్లాల వారీగా ఇప్పటికే టెండర్లు పిలిచి కొత్త కాంట్రాక్టర్లను ఎంపిక చేసే ప్రక్రియను వేగవంతంగా చేస్తున్నాయి. కోడి గుడ్ల సరఫరా టెండర్లలో సర్కారు నిబంధనలను కొంత మంది కలెక్టర్లు బేఖాతరు చేయడం చర్చనీయాంశమైంది.

**నాగర్‌కర్నూల్ జిల్లాలో..**

నాగర్‌కర్నూల్ జిల్లాకు సుమారు ఈ విద్యాసంవత్సరానికి సుమారు 3కోట్ల గుడ్లు అవసరం ఉంటాయి. అయితే టెండర్ సెప్టెందరు నుంచి మొదలు కావడంలో 2.76కోట్ల గుడ్లు అవసరం ఉన్నట్లు తెలుస్తున్నది. టెండర్ ప్రక్రియ రోజు ఎన్‌ఈసీసీ ప్రకారం గుడ్డు ధర రూ.5.21 ఉండగా రూ.6.40కి టెండర్ కేటాయించడం గమనార్హం. గతంలో అంతకు ముందు జిల్లాలో ఎక్కడా కూడా రూ.5.40పైసలకు మించి ధర కేటాయించలేదు. ఈక్రమంలో ఈసారి గుడ్ల టెండర్లలో ఒక్క గుడ్డుపై సుమారు రూపాయి వరకు అధికంగా కేటాయించడం వెనక మతలబు ఏముందో అంటూ చర్చనీయాంశమైంది. జిల్లాకు సంబంధించి బాల్‌రెడ్డి హ్యాచరీస్ కంపెనీవారు గుడ్ల సరఫరాకు టెండర్‌ను దక్కించుకున్నారు.

**గతంలో మండలం యూనిట్‌గా..**

గతంలో మండలం యూనిట్‌గా టెండర్ల ప్రక్రియ నిర్వహించేవారు. ఆమండలంలోని కస్తూర్బాలు, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల వారీగా టెండర్లకు ఆహ్వానం పలికి ప్రక్రియ ముగించేవారు. సదరు స్కూల్ లేదా విద్యాలయానికి వచ్చిన మొత్తం టెండర్లలో అతి తక్కువ ధరకు ఎవరు బిడ్ వేస్తారో వారికి కేటాయించేవారు. అయితే ఈ పద్ధతిలో స్థానికంగా ఉండే చిన్న చిన్నవ్యాపారులు కూడా పాల్గొని టెండర్లు వేసేవారు. స్థానికంగా ఉండే వ్యాపారులకు సైతం ఓపెన్ టెండర్‌కావడంతో అవకాశం ఉండేది. అయితే మారిన నిబంధనల ప్రకారం జిల్లా కొనుగోలు కమిటీలకు టెండర్ల బాధ్యత అప్పగించడంతో పరిస్థితి మారింది. ఒక్క టెండరు వేసినా వారికే కాంట్రాక్టు కేటాయించడం వల్ల స్థానిక వ్యాపారులు అవకాశాలు కోల్పోవడమే కాకుండా ధర కూడా ఎక్కువగా కేటాయించడంతో సర్కారుకు నష్టం వాటిల్లుతున్నది.

**తగ్గిన గుడ్డ సైజు..**

సెప్టెంబరు మొదటి రోజు నుంచి నూతనంగా టెండర్ దక్కించుకున్న వారు విద్యాలయాలకు గుడ్లు సరఫరా చేయాల్సి ఉన్నది. అయితే పౌష్టికంగా ఉండే గుడ్డు కనీసం 55గ్రాముల నుంచి 60గ్రాముల వరకు ఉండాలి. కొత్త టెండర్‌దారులు మాత్రం 40గ్రాముల లోపు ధర ఉన్న గుడ్లను సైతం సరఫరాచేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో స్థానికంగా టెండర్ దక్కించుకున్నవాళ్లు కనీసం 55గ్రాముల పైబడిన బరువు ఉండే గుడ్డును సరఫరా చేశామని ప్రస్తుతం 30గ్రాముల గుడ్లను సరఫరా చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

**మేం రూ.5.15కే ఇచ్చాం..**



గత రెండు ఏండ్లుగా నేను వట్టెం కస్తూర్బాకు గుడ్లను రూ.5.15కే సరఫరా చేశాం. ఇప్పుడు ఒక్క గుడ్డు రూ.6.40 కేటాయించినట్లు తెలిసింది. ఎవరైనా తక్కువ ధరకు పలికే వారికి టెండర్ కేటాయిస్తారు కానీ..తక్కువ ఇచ్చే వాళ్లని కాదని ఎక్కువ ధరకు కోట్ ఇచ్చిన వారికి టెండరు ఇవ్వడం ఎంతవరకు సమంజసం. అదీ కూడా గుడ్ల సైజు చిన్నగా ఉన్నది. మాలాంటి చిన్న వ్యాపారులు చాలా నష్టపోతున్నాం. ప్రభుత్వ నిర్ణయంతో చాలా రకాలుగా నష్టం జరుగుతున్నది.

**- పి.లోకకృష్ణ, వ్యాపారి వట్టెం**

# రూ.2148 కోట్ల రుణసాయం

- గత ఏడాది కంటే రూ.472 కోట్లు అధికం
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి

**జడ్చర్ల, సెప్టెంబర్ 15,ప్రభాతవార్త :** గత ఏడాది కంటే అధికంగా జడ్చర్ల నియోజకవర్గంలోని రైతులకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2148 కోట్ల రుణాలను బ్యాంకుల ద్వారా ఇవ్వనున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ మొత్తం రుణాలలో రూ.1140కోట్లను పంటరుణాలకు కేటాయించగా, మిగిలిన రూ.1008కోట్లను వ్యవసాయ సంబంధిత రంగాలకు ఇస్తారని వివరించారు. నియోజకవర్గంలో గత ఏడాది వానాకాలంలో కంటే ఈ ఏడాది ఖరీఫ్ లో పంటల సాగు పెరిగిందని, దాని ప్రకారంగా యూరియా వాడకం కూడా పెరిగిందని సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఏడాదిలో పంట రుణాలతో పాటుగా వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకులు రూ.1676 కోట్ల రుపాయల బడ్జెట్‌ను కేటాయించగా ఈఏడాది దానికంటే రూ.472కోట్లు అధికంగా రూ.2148 కోట్ల బడ్జెట్ ను కేటాయించారని వెల్లడించారు.

**పెరిగిన పంటల సాగు..**

జడ్చర్ల నియోజక వర్గంలో గత ఖరీఫ్ సీజన్‌లో కంటే ఈ ఖరీఫ్ సీజన్లో పంటల సాగు బాగా పెరిగిందని, ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటల సాగు గణణీయంగా పెరిగిందని అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం వానాకాలంలో 24,773 ఎకరాల విస్తీర్ణంలో మొక్కజొన్న పంట సాగు చేయటం జరిగిందని, అయితే ఈ సంవత్సరం 41,160 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేయటం జరిగిందని చెప్పారు. అదే విధంగా గత సంవత్సరం వరి పంట 61,708 ఎకరాల్లో సాగు చేయగా ఈసంవత్సరం ఇప్పటివరకు 68,069ఎకరాలలో నాట్లు వేయటం జరిగిందన్నారు. మొక్కజొన్న, వరి పంటల్లో యూరియా వాడకం అధికంగా ఉండటంతో నియోజకవర్గంలో యూరియాకు డిమాండ్ పెరిగిందని, పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా యూరియాను సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ఏడాది ఖరీఫ్‌సీజన్ మొత్తానికి 9వేల మెట్రిక్ టన్నుల యూరియా సరిపోయిందని, అయితే ప్రస్తుతం 14వ తేదీ నాటికే 9,134 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించగలిగామని వివరించారు. నియోజకవర్గ రైతులకు అవసరమైన యూరియాను పూర్తి స్థాయిలో కేటాయించేలా అధికారులతో సమన్వయం చేసుకొని, జిల్లాకు యూరియా రేక్ వచ్చినప్పుడల్లా జడ్చర్లకు ఎక్కువ యూరియాను తీసుకురావడానికి కృషి చేస్తున్నానని అనిరుధ్ రెడ్డి తెలిపారు.

### తూడుకుర్తి గ్రామంలో ఇందిరమ్మ

# గృహ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

- నాణ్యతతో, సకాలంలో గృహాలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం...
- లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసేలా అధికారులు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టర్ సోమవారం నాగర్‌కర్నూల్‌మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామాన్ని సందర్శించి, అక్కడ చేపడుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను సమీక్షించారు. ఈసందర్భంగా గ్రామంలో -మిగతా4లో..



గృహ నిర్మాణ లబ్ధిదారుడితో మాట్లాడుతున్న కలెక్టర్




మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్

**నారాయణపేట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే స్వస్త్ నారీ శశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా స్క్రీనింగ్ అవగాహన, కౌన్సెలింగ్, రక్తదానం ఆయుష్ వెల్నెస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అంబులెన్స్ సేవల్లో నారాయణపేట జిల్లా రాష్ట్ర సగటుతో పోలిస్తే మెరుగ్గా ఉందని పేర్కొన్న కలెక్టర్ ఆసుపత్రులలో రాత్రి భోజనం, బయోమెట్రిక్ హాజరు, రక్త నిల్వ యూనిట్లు, పాప్ స్మియర్ పరీక్షలు, పాలియేటివ్ కేర్ యూనిట్ల ఏర్పాటు వంటి చర్యలను త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

## ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ వెంకటరెడ్డి, డిఆర్‌డిఓ నర్సింహులు, ఆర్‌డిఓ నవీన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు ప్రాధాన్యత

**ఇటిక్యాల సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు ప్రాధాన్యత కల్పించిందని గురుకుల పాఠశాలలు. కస్తూర్బా గాంధీ విద్యాలయాలు. ప్రభుత్వ హాస్టళ్ల లో అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ తో పాటు నాణ్యమైన భోజనం ప్రభుత్వం అందిస్తున్నట్లు ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పాఠశాలలో అన్ని వర్గాల ప్రజల పిల్లలు నాణ్యమైన విద్య చదువుకోవచ్చని నవరత్నూర్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ఉన్న ఐజ గురుకుల పాఠశాలను ఎంపీ మల్లురవి సందర్శించారు. విద్యార్థులతో కలిసి డైనింగ్ హాలులో నేలపై కూర్చుని ఎంపీ మల్లు రవి ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి. అల్లంపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభ. మౌనిక వసతులపై కడిగి తెలుసుకున్నారు. అనంతరం గురుకుల పాఠశాలలో పాఠశాల పద్ధతిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు. లెక్చలర్‌లకు 2 నెలలుగా జీతాలు రాకపోవడంతో జీతాలు వచ్చేలా చూడాలని ఎంపీ మల్లు రవికి వారు వినతిపత్రం ఇచ్చారు. అనం తరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చేరుకొని పరిశీలించారు. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో నెలకొన్న వసతులు కావలసిన మౌలిక వసతులపై అడిగి తెలుసుకోగా పాఠశాల ఏర్పడిన నాటి నుండి వెనక భాగంలో లోతైన పెద్ద గుంత ఉండటంతో విద్యార్థినిలు ఇబ్బందులు పడుతుండగా పెద్దగుంతను పరిశీలించి ఆగుంతను పూడ్చేందుకు గాను తన నిధులనుండి 10లక్షల రూపాయలును మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉమ్మడిజిల్లా డిపిసిపి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప. వైస్ చైర్మన్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి. ఓబీసీ చైర్మన్ నల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బల్గేర నారాయణరెడ్డి. శంకర్. ప్రిన్సిపల్ రామాంజనేయుడు తదితరులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో భోజనం చేస్తున్న ఎంపీ మల్లు రవి

- ఎర్రవల్లి కస్తూర్బా వద్ద గుంతను పూడ్చేందుకు 10 లక్షల నిధులకు హామీ..
- గురుకుల. కస్తూర్బా పాఠశాలలను పరిశీలించిన ఎంపీ మల్లు రవి

# జూరాలకు పెరుగుతున్న వరద

- 14గేట్లు ఎత్తి దిగువకు నీటివిడుదల
- 208టీఎంసీల నీటిమట్టానికి శ్రీశైలం డ్యాం

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 15, ప్రభాతవార్త:** ఎగువన కురుస్తున్న వర్షాలకు కర్ణాటకలోకి ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి. పాలమూరు వరప్రదాయిని జూరాలకు స్వల్పంగా వరద పెరిగింది. ప్రాజెక్టుకు 82000ఇన్‌ఫ్లో నమోదు కాగా, 14గేట్లు ఎత్తి దిగువకు 1,01,250క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పవర్‌హౌజ్‌కు 43,443క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 5.773టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. జూరాల ఎడమ కాలువకు 550, క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తంగా అవుట్‌ఫ్లో 1,44,693క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదైంది.

**883అడుగులకు చేరిన శ్రీశైలం**

శ్రీశైలం డ్యాంగేట్లు మూసేశారు. సోమవారం సాయంత్రం 6గంటల సమాచారం మేరకు డ్యాం నీటిమట్టం 885అడుగులకు గాను 883.70 అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215.8070 -మిగతా4లో..

### అక్టోబర్ 2వరకు మహిళలు,

# పిల్లలకు ఆరోగ్య సేవలు

- రేపు బాలానగర్ సి.హెచ్.సి.లో ప్రారంభం
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వరకూ "స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమాన్ని అమలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారామహిళలు, పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగు తుందన్నారు. సెప్టెంబర్ 17 న ప్రధానమంత్రి చే వర్చువల్ గా ప్రారంభం.. జిల్లాలో బాలానగర్ సి.హెచ్.సి.లో ప్రారంభం అవుతుందని తెలిపారు. ఇందులో భాగంగా ఆరోగ్యశిబిరాలు ఏర్పాటుతో వీటి ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణఅవసరాల ను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన ముఖ్యమైన సేవలను అందించ నున్నట్లు పేర్కొన్నారు. స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమ కీలక అంశాలు కార్య కలాపాలు కలెక్టర్ వివరించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (ఏఏఎంలు) పి.హెచ్ సి.లు, అర్బన్ హెల్త్ సెంటర్‌లు, సి.హెచ్.సి లు, ఏరియా ఆసుపత్రులలో మహిళల కోసం ఆరోగ్య శిబిరాల ఏర్పాటు, వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఎంఅండ్‌హెచ్‌వో కృష్ణ, డా. శశికాంత్, భాస్కర్‌నాయక్, మాస్ మీడియా అధికారిణి మంజుల పాల్గొన్నారు.




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు

**పంచవటిలో ట్రాఫిక్ అవగాహన పార్క్..** జిల్లా కేంద్రంలో పంచవటి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేయనున్న ట్రాఫిక్ అవగాహన పార్క్‌ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సోమవారం సందర్శించారు. ట్రాఫిక్ అవగాహన పార్క్ ఏర్పాటు పరిశీలించి అధికారు లకు సూచనలు చేశారుర. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ జి. సదానందం, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి ఎం.వి రఘు కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ పాల్గొన్నారు.

# చిక్కిన.. చిరుత

- ఎట్టకేలకు వీడిన భయాందోళన
- రెండు నెలలుగా పాలమూరు ప్రజల ముప్పతిప్పలు
- నిద్రలేని రాత్రులు గడిపిన టీడీగుట్ట, వీరన్న పేట వాసులు
- హైదరాబాద్ జూ పార్కు కు తరలింపు

**మహబూబ్‌గర్ బ్యూరో, సెప్టెంబర్ 15 ప్రభాత వార్త:** గత రెండు నెలలుగా మహబూబ్నగర్ పట్టణవాసులకు కంటిమీద కొనుక్కో లేకుండా చేస్తున్న చిరుత ఎట్టకేలకు అధికారులకు చిక్కింది. మూడు సార్లు టీడీగుట్ట వద్ద పెద్దరాయిపై కూర్చుని అటు, ఇటుచూస్తున్న దృశ్యాలను వీక్షించిన ప్రజలు నిద్ర లేని రాత్రులు గడిపారు. ఎప్పుడు తమవైపునకు వస్తుందో, ఏ రాత్రి ఇండ్లపై దాడి చేస్తుందో అని.. అయితే అధికారుల ప్రత్యేక చొరవతో డ్రోన్స్లు, బోన్ల సాయంతో, వనపర్తి జిల్లాతోపాటు హైదరాబాద్ నుంచి ప్రత్యేక బృందాలను రప్పించి తీసుకున్న చర్యలు ఫలించాయి. మహబూబ్ నగర్ జిల్లా వీరన్నపేట, టి.డి.గుట్ట ప్రాంతంలో గత కొన్ని రోజులుగా కనిపిస్తున్న చిరుతను సోమవారం ఉదయం విజయవంతంగా అటవీ శాఖ అధికారులు పట్టుకున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం పట్టుకున్న చిరుతను జిల్లా అటవీ అధికారి కార్యాలయం లో జిల్లా కలెక్టర్ పరిశీలించి అటవీ సిబ్బందిని అభినందించారు. జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూఉదయం సుమారు 7:30 గంటలకు ట్రాప్ కేజ్లో చిక్కిన ఈ ఆడ చిరుతను, ఫీల్డ్ డ్యూటీలో ఉన్న సిబ్బంది ఉదయం 10:30 గంటలకు గుర్తించారు. వెంటనే ప్రాంతాన్ని చుట్టుముట్టి భద్రత కల్పించి, స్థానిక ప్రజల -మిగతా4లో..



చిరుతను పరిశీలిస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు

# అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికై మంత్రి ఇల్లు ముట్టడి

- ముట్టడి వద్దు - సమస్యల పరిష్కారం కోసం చర్చకు రండి
- మంత్రి వాకిటి శ్రీహరి
- అంగన్వాడీ టీచర్ల సమస్యలను క్యాబినెట్‌లో చర్చిస్తానని మంత్రి హామీ
- మంత్రి ఇంటి ముట్టడికి వచ్చిన అంగన్‌వాడీ టీచర్లను సాదరంగా ఆహ్వానించిన వాకిటి శ్రీహరి



అంగన్‌వాడి టీచర్లతో మాట్లాడుతున్న మంత్రి

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ నియోజకవర్గ కేంద్రమైన ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ చౌక్‌మీదుగా మత్స్యశాఖ మంత్రి ఇల్లు ముట్టడించారు. అంగన్‌వాడిలనుద్దేశించి జి. వెంకట్రాంరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజ్, ఆర్‌ఎన్ రమేష్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ తో పాటు విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వర్యం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చింది. ఇంతటి ప్రమాదకరమైన విధానాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన బాధ్యత -మిగతా4లో..

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...

**ఆత్మకూర్ సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పలు పథకాలు పేదల అభ్యున్నతి కోసమేనని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా అన్నారు. సోమవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందాలనే ఉద్దేశంతో నేరుగా లబ్ధిదారుని ఇంటి వద్దకే వెళ్లి సంక్షేమ పథకాల అమలు కార్యక్రమం నిర్విరామంగా చేపడుతుందని గత పది సంవత్సరాల కాలంలో పేదల సంక్షేమం పట్టింది టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తున్నామని చెప్పారు. మండలంలోనిద గ్రామాలకు చెందిన పరుగులు లబ్ధిదారులకు నాలుగు లక్షల 25వేల రూపాయల చెక్కులను రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు అందజేస్తున్నట్లుగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మక్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు స్థానిక కాంగ్రెస్ నాయకులు మనివర్ధన్ రెడ్డి అశోక్ కుమార్ దామోదర్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా

## 17న బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

### బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి

**ఉప్పునుంతల, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** ఈనెల 17న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలో జరిగే బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతలలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తోళ్ళ మహేష్ యాదవ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి, మండికారి బాలాజీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బైక్ ర్యాలీ కార్యక్రమానికి అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పోతు గంటి భరత్ ప్రసాద్ లు హాజరవుతున్నందున మండలం నుంచి బిజెపి పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వారితో పాటు పార్టీ జిల్లా నాయకులు కుందేళ్ళ సైదులు, కొండల్ రెడ్డి, శ్రీను నాయక్, వావిలాల రమేష్, ఏళ్ల సురేందర్ రెడ్డి, మొగిలి అంజి, చందు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షన్లు పెంచి మంజూరు చేయాలంటూ వినతి

**ఊట్కూర్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండలకేంద్రం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎంఆర్‌పిఎస్ సమితి సభ్యులు సోమవారం ముట్టడి చేపట్టారు. వికలాంగులకు ..6000, గీత, బీడీ, చేనేత కార్మికులకు 4000, పూర్తిగా కండరాల క్షీణత బాధపడుతున్న వారికి 15000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు కొండన్ బాలప్ప, బి.తిమ్మప్ప, పోలప్ప తదితరులు పాల్గొన్నారు. దాదాపు 50 మందికి పైగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఆందోళనలో పాల్గొని నినాదాలు చేశారు. నాయకులు మాట్లాడుతూ, పేదలు, కార్మికులు, వికలాంగులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి హక్కుగా ఉన్న పెన్షన్లు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందుకున్న సీనియర్ అసిస్టెంట్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని, త్వరలోనే పరిష్కారం కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## రైతులకు యూరియా సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**అమరచింత సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** రైతులకు యూరియా సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని సిపిఐ అమరచింత మండల కార్యదర్శి అబ్రహం అన్నారు. సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పంటలు వేసుకున్నప్పటి నుండి యూరియా కోసం పడిగాపులు కాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా సరఫరా చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు యూరియా కోసం రాత్రి వేళలో ఆగ్రో షాపుల ముందు నిద్రిస్తున్నారనిఅన్నారు. వ్యవసాయ పనులు ఉన్న యూరియా కోసం పూర్తి సమయం యూరియా కోసమే షాపుల ముందు క్యూలైన్లో ఉంటున్నారని ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు యూరియా సరఫరా చేసి రైతుల కష్టాలను తీర్చాలని ఆయన కోరారు. రైతులకు యూరియా సరఫరా చేయకుంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన పాలక ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిపిఐ శ్రేణులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేయాలి

### ఏబీవీపీ నారాయణపేట జిల్లా శాఖ

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా నాయకులు మాట్లాడుతూ 8300 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్ విడుదల చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలన రెండు సంవత్సరాలు కావలసిన పెండింగ్ బకాయిలను చెల్లించకుండా విద్యార్థుల జీవితాల పట్ల నిరక్ష్యంల్ల చేస్తుందన్నారు. విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కోసం అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుంది అన్నారు. నిరక్ష్యంల్ల చేస్తే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నగర కార్యదర్శి సతీష్, ఇంతియాజ్, వెంకటేష్, కళాశాల అధ్యక్షుడు, మురళీధర్, గణేష్,వంశి, అరుణ్, అనిల్, మహిళా కార్యకర్తలు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రారంభమైన శిక్షణ శిబిరం

**ఉప్పునుంతల, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :**మండలంలోని వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35వసబ్‌జూనియర్ బాలబాలికల జిల్లాజట్టును రాష్ట్రస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు సోమవారం శిక్షణశిబిరాన్ని హైస్కూల్ హెచ్ఎం ఆంజనేయులు ప్రారంభించారు. ఈనెల 23వరకు శిబిరం నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈనెల 25 నుంచి 28వరకు నిజామాబాద్ జిల్లాలోని ముష్కల్‌లో జరిగే 35వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీఛాంపియన్ పోటీలో ఎంపికైన 30మంది బాలబాలికలు పాల్గొంటారని పేర్కొన్నారు. దాదాపు పదిరోజులపాటు ఎంపికైన క్రీడాకారులకు శిక్షణశిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈశిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన వారిలో పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు సీనియర్ ఉపాధ్యాయులు రవి శేఖర్, జంగయ్య, వెంకటయ్య, అయ్యబాలి శేఖర్, సురేందర్, రాజేందర్, వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్, జ్యోతి, పాఠశాల విద్యార్థులు, క్రీడాకారు లు, గ్రామస్తులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ శిబిరాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామ యువకులు ఎంతో ఉత్సాహం మధ్య ప్రారంభించినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో సదుపాయాలు కల్పించాలి

**దామరగిద్ద, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రానికి నిత్యం జనాలు రిజిస్ట్రేషన్ కోసం తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి ఉంటారు. అలాంటి సమయంలో జనాలకు కూర్చోవడానికి బెంచ్‌లు లేవు, కుర్చీలు లేవు, తాగడానికి మంచి నీళ్లు కూడా లేవు, మౌలిక సదుపాయాలు కల్పించాలని తహసిల్దార్ తిరుపతయ్యకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మోహన్, నరేష్, వెంకటప్ప, హనుమంతు, రవి, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ ఆటో చెత్త బండ్లను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

**అమరచింత సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీ కేంద్రానికి నూతనంగా మంజూరైన ఎలక్ట్రిక్ ఆటో ఆటో చెత్త బండ్లను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు, డాక్టర్ వాకిటి శ్రీహరి. టిపిసిసి కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ తో కలిసి ప్రారంభించారు. పరివరణ పరిరక్షణ శుభ్రత కోసమే ప్రభుత్వం కాలుష్య రహిత పట్టణ నిర్మాణానికి ఎలక్ట్రానిక్ వాహనాలు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన అన్నారు. అమరచింత పట్టణ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుఃఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు అరుణ్ కుమార్, కేజీ మహేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు విష్ణు, శ్యాం కుమార్, తౌఫిక్, అశు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదర్శ నిలయానికి అన్ని అసౌకర్యాలే..

### అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్న పాఠశాల విద్యార్థులు

**ఉప్పునుంతల, సెప్టెంబరు 15ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నప్పటికీ సరైన వసతులు లేక విద్యార్థులు ఎంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో విద్యార్థులకు సరిపడు మూత్రశాలలు లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారు. మండలంలో ఆదర్శంగా పని చేస్తున్న పాఠశాలలో వసతులు మాత్రం శూన్యమని చెప్పవచ్చు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేస్తున్నప్పటికీ వసతులు కల్పించడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు. ఈ పాఠశాల గత ప్రభుత్వ హయాంలో మన ఊరుమనబడి ఎంపికయింది. ఈ పథకం కింద పాఠశాలలో విద్యుత్ సౌకర్యం, మరమ్మతు పనులు, పాఠశాలకు రంగులు వేయడం, పాఠశాల ప్రాంగణం మరమ్మతులు, బోర్డు ఏర్పాటు చేశారు. కానీ పాఠశాలలో చదువుకుంటున్న 70 మంది విద్యార్థులకు మూత్రశాలలు లేకపోవడం, వంటగది లేకపోవడం చాలా ఇబ్బందిగా కొనసాగుతుంది. వంటగది లేకపోవడంతో వంట ఏజెన్సీ వారు మధ్యాహ్న భోజన పథకాన్ని ఆరు బయట వంట చేయాల్సి ఉంది. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ వారు పాఠశాల గదిలోని పొందాల్సి వస్తుంది. ఈ పాఠశాలకు పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు ఎక్కడికి బయటికి వెళ్లాడానికి వీలు లేదు. పాఠశాల చుట్టుముట్టు ఇండ్లు ఉండడంతో విద్యార్థులు బందీ ఖానా లాగా విద్య ను అందుకుంటున్నారు. మూత్రశాలల గదులు అధికంగా నిర్మించి విద్యార్థులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సత్వరమే అధికారులు స్పందించి వంటగది నిర్మాణం, మూత్రశాల ల గదులు నిర్మాణం చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ పాఠశాల మండలంలో ఆదర్శం గా నిలిచింది ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకొని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అంది స్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నారు. వి ద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించడంతోపాటు అంతరిక్ష ప్రయో గాలు, సామూహిక అక్షరాభ్యాసం, తదితర కార్యక్రమాలు చురుగ్గా కొనసాగిస్తున్నారు. కానీ విద్యార్థులకు మోలిక వసతులు కల్పించక పోవడంతో విద్యార్థులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక చొరవ తీసుకొని మండలంలో ఆదర్శంగా నిలిచిన పాఠశాలలో మూత్రశా లల గదులు, వంటగది నిర్మాణం వెంటనే నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాల


హెచ్ఎం ఎం.శ్రీనివాసులు


బాలుర పాఠశాలలో రెండు మూత్రశాల మాత్రమే


ఆరు బయటనే వంటకు ఏర్పాటు చేసుకున్న ఏజెన్సీ మహిళలు

# ఉర్దూగర్ నిర్మాణం ఎత్తివేయాలి

### అంబేద్కర్ కళాభవనం స్థలం రకించాలి

### ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు దళిత బహుజన సంఘాల విజ్ఞప్తి

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్ అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ సమితి జేఏసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కళాభవనంలో ఉర్దూఘర్ నిర్మాణాలు ఎత్తివేయాలని, కళాభవన్ స్థలం రక్షి ంచాలని కోరుతూ దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో మహబూబ్‌గర్ కలెక్టర్ విజయేంద్ర బోయికి వినతి పత్రం అందజేశారు. సీఎం పేషిలో తెలంగాణ ప్రణాళిక సంఘము ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డికి ప్రజా పాలన సీఎం పేషి ఎండార్స్ కాపీని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. సింగిరెడ్డి పరమేశ్వర్ అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ సమితి చైర్మన్, కన్వీనర్ పాతూరి రమేష్, ఎం బాలయ్య తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కో కన్వీనర్ గడ్డమీది గోపాల కృష్ణ, సలహాదారులు డా. నాగయ్య ఉష్కిల్ల వెంకట్రాములు ప్రైవేటు ఉద్యోగస్తుల సంఘం జిల్లా అధ్యక్షులు, బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రైవేటు ఉద్యోగస్తుల సంఘం మహిళా వింగు అధ్యక్షురాలు, వెంకట రాములు, గుమ్మడి శ్రీవల్లి సారంగి లక్ష్మీకాంత్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, ఎర్ర నరసింహ బీసీ గర్జన వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా, మెట్టు కాడి ప్రభాకర్ బీసీ సంఘం ఇన్చార్జి, మొలకలపల్లి గోపాల్ మాదిగ జాగృతి సంగం, రమేష్ అంబెద్కర్ జాతర జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కా గోపాల్, తెలంగాణ సాంస్కృతిక విభాగం ఇన్చార్జి, రాజగాని అశోక్ ఎమ్మార్పీఎస్ ఆర్ఆర్ జిల్లా అధ్యక్షులు, మల్లెపోగు శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ టీఎస్ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు, బ్యాగరి వెంకటస్వామి మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్, యాంకి రమేష్ ఎస్సీ పరిరక్షణ సమితి జిల్లా ఇన్చార్జి, దండు దేవన్న మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, జంగం దిలీప్ కుమార్, గువ్వల లక్ష్మణ్ మాదిగ, సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, యాదగిరి నాయక్, ఎల్‌హెచ్‌పి వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, గిరిజన సంఘం జేఏసీ, రవి రాథోడ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు నాయక్, జెసి డివైఎఫ్ఐ అరుణ్ కుమార్, వనపర్తి జిల్లా ఇన్చార్జి, కో కన్వీనర్స్ బాబు జగ్జీవన్ రామ్, పడకంటి యాదగిరి, కే తిరుమలయ్య, చంద్రం, రంగస్వామి, రమేష్, రమేష్ నాయక్, శ్రీను, తాటిపర్తి కొండయ్య పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దళిత, బహుజన సంఘాల నాయకులు

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ ధర్నా

**ఆత్మకూర్ సెప్టెంబర్15,ప్రభాతవార్త:**మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి మద్దతుతో వికలాంగులుధర్నా నిర్వహించారు. ధర్నాను దేశించి ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా కార్యదర్శి అజపాకు లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 6000 రూపాయలపెన్షన్ మరియు వితంతువులకు వృద్ధులకు4000 రూపాయల పెన్షన్‌తో పాటుగా పూర్తిస్థాయి అంగవైకల్యం కలిగిన వారికి 15 వేలరూపాయల పెన్షన్ చెల్లిస్తానని ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పెన్షన్‌విధానాన్ని అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుండి రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులకు వృద్ధులకు చేయూతనందిస్తూనే సామాజిక ఉద్యమాలలో పాల్గొంటున్న విషయాన్ని గుర్తించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు వికలాంగుల కోసం ప్రత్యేక ఉద్యమ కార్యాచరణ ప్రకటించిన విషయాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని లేని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పే విధంగా చీరలు చేపట్టనున్నట్లుగా హెచ్చరించారు. అనంతరం ఆత్మకూర్ తాసిల్దార్ చాంద్ పాషాకు సమస్యలతో కూడిన వెనక పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూర్‌మండల అధ్యక్షులు దండుశ్రీనివాసులు మదనాపురంఎమ్మార్పీఎస్‌మండల అధ్యక్షులు అజపాగో మాసన్న, స్థానిక నాయకులు జానకిరాములు, సోంబాబు, అనిల్ కుమార్ వికలాంగుల హక్కుల పోరాట సమితి సంఘ నాయకులు దేవరపల్లి నాగన్న, రేచింతల బీసన్న, తిప్పడంపల్లి శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు...


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్, వికలాంగుల సంఘం నాయకులు

## డ్రగ్స్, గంజాయి, మద్యంను నిషేధించడంలో ప్రభుత్వం విఫలం

**నారాయణపేటటౌన్, సెప్టెంబరు15 ప్రభాతవార్త:**డ్రగ్స్ ,గంజాయి, మద్యంను నిషేధించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పి.ఓ.డబ్లు రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయలక్ష్మి, పివైఎల్ రాష్ట్రకార్యదర్శి పి.రామకృష్ణ, పి.డి.ఎస్.యుజిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు.డ్రగ్స్,గంజాయి, మద్యంను నిషేధించాలని,పిఓడబ్ల్యు,పివైఎల్,పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు నిరసన తెలిపి. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ కు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ ,గంజాయి, మద్యం మత్తు పదార్థాలు సేవిస్తూ జీవితాలను, కుటుంబాలను కోల్పోతున్నారని డ్రగ్స్, గంజాయి ,మద్యం గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ఏరులైపారుతున్నాయి.ఇంటలిజె న్స్ పోలీసులు,ఆబ్కారీ శాఖ,ఉన్నత అధికారుల కళ్లుగప్పి వేల కోట్ల డ్రగ్స్ వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నా కనీసం వాళ్ళపై విచారణ చేయకుండా వదిలేశారంటే డ్రగ్స్ మాఫియాకి లేదా పాలకవర్గాలకు ఉన్నత అధికారుల మధ్య సంబంధాలుకొనసాగుతున్నయనే అనుమా నాలు వ్యక్తం అవుతున్నాయి. యువత భవిష్యత్తుని కాపాల్సిన పాలకవర్గాలు తక్షణమే ప్ర భుత్వం డ్రగ్స్ గంజాయి వంటి వాటికి చరమగీతం పాడి, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు నోరు భవిష్యత్తు తీర్చిదిద్దే స్కూలునే డ్రగ్స్ తయారీ కేంద్రంలుగా మారుస్తున్న పరిస్థితి ఉన్నది. గత 9 ఏళ్లుగా హైదరాబాద్ లోనీ మేధ హైస్కూల్‌లో యాజమాన్యం. జయప్రకాశ్ గౌడ్. 9 ఏళ్లుగా పగలు స్కూల్ ,రాత్రి డ్రగ్స్ తయారీ చేయడం అనేది దుర్మార్గమైన విషయం ఇలాంటివి గుర్తించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైతుందనేదిచాలామంది చర్చించుకుంటున్న పరిస్థితి ఉన్నది.ఇంజనీరింగ్, పీజీ , డిగ్రీ కళాశాలలో విద్యార్థులు డ్రగ్స్, గంజాయిని వాడుతూ మతిస్థితం కోల్పోతూ మద్యం మత్తులో పడి యువత అత్యాచారాలకు, దొంగతనాలకు పాలు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉన్నది. ప్రభుత్వ పాలకులు వెంటనే స్పందించి యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి, మత్తు పానియాల ఉత్పత్తి విక్రయాల నిర్మూలనకై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రంను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మి, సత్యమ్మ , మంజుల, సునీత, పి వైఎల్ జిల్లా కార్యదర్శి సిద్దు , జిల్లా ఉపాధ్యక్షుడు రాము,జిల్లా కోశాధికారి మధు, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి అజయ్, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ,జిల్లా కోశాధికారి మహేష్ ,జిల్లా నాయకులు మైపాల్, సురేష్ రమేష్, రాజు, కృష్ణ, నరసింహతోపాటు తదితరులు ఉన్నారు.



ర్యాలీలో పాల్గొన్న పిడిఎస్‌యు, పివైఎల్ నాయకులు

## సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం..

**ఆత్మకూర్ సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ద్వారానే నేటి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలు సన్నద్ధం కావాలని సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీహరి తదితరులు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సోమవారం రోజు ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామంలో సిపిఐ జెండా ఆవిష్కరణంతరం సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. రాష్ట్రవ్యాపితంగా పేదలు మరియు రైతులు యూరియా దొరకక అవస్థలు పడుతుంటే ప్రభుత్వం కనీస నివారణ చర్యలు చేపట్టకపోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. నాడు సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ సాయుధ పోరాటం ద్వారానే పదివేల గ్రామాలకు నిజాం రజాకారుల నుండి విముక్తి లభించిందని 4000 మంది సిపిఐ మద్దతుదారులు అమరులయ్యారని అమరుల స్ఫూర్తితో నేడు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతకుముందుగా గ్రామంలో నూతనంగా నిర్మించిన సిపిఐ జెండాను గ్రామ పార్టీ నాయకులు బాలకృష్ణ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుకుంటున్న దృశ్యం


వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ జానకీ

## పారదర్శకతే మా ధ్యేయం

- మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ
- ఎస్పీ కార్యాలయానికి 15ఫిర్యాదులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు15,ప్రభాతవార్త :** ప్రజలకు త్వరిత న్యాయం, పారదర్శకత మా ధ్యేయం అని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకీ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎస్పీ ప్రజల నుండి మొత్తం 15 వినతిపత్రాలను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టేలా సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని,ప్రజలకు త్వరితగతిన న్యాయం జరగేలా కట్టుబడి ఉంటామని, పారదర్శకతతో పనిచేయడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

## రక్తదాన శిబిరం విజయవంతం చేయండి

**అమరచింత సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకల ఈనెల 17న బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని బిజెపి అమరచింత మండల అధ్యక్షురాలు మంగ లావణ్య, బిజెపి మండల కార్యదర్శి, వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రి జన్మదిన సందర్భంగా బిజెపి కట్ట దగ్గర రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని మండలంలోని స్వచ్ఛంద సేవా సంస్థలు, యువకులు భారీగా పాల్గొనాలని ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్షి ్మ కాంతరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మెరువ రాజు, క్యామ భాస్కర్, హాజరవుతున్నారని వారు తెలిపారు.

## పెన్షన్ కోసం తహసీల్దార్ వినతి

**ధన్వాడ, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** ధన్వాడ మండల కేంద్రంలో వికలాంగులకు పెన్షన్ పెరుగుట గురించి ధన్వాడ మండలం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ధన్వాడ మండలం తహసిల్దార్ కార్యాలయం ముందు వృద్ధులు వితంతులు వికలాంగులు ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పెన్షన్ పెంచాలని తహసిల్దార్ సింధుజకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల వికలాంగుల సంఘం అధ్యక్షురాలు చెన్నమ్మతో పాటు కొందరు వికలాంగులు బాల నరసమ్మ, మాసమ్మ, మణెమ్మ, వరలక్షి ్మ, లక్షి ్మ, ప్రమీల, భాగ్యమ్మ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ధన్వాడ మండల ఇన్చార్జి నారాయణపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య తెలిపారు.

## భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా హిందీ దివస్



భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా హిందీ దివస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**భూత్పూర్, సెప్టెంబర్15, ప్రభాతవార్త:**భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(జెడ్పీహెచ్ఎస్)లో సోమవారం హిందీ దివస్ వేడుకల్ని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.హిందీ దివస్‌లో భాగంగా పాఠశాల పీఎంశ్రీ కింద ఎంపికైన సందర్భంగా 'ఏక్ భారత్..శ్రేష్ భారత్' పేరిట పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మన దేశజాతీయ భాషగా హిందీకి చాలా ప్రాముఖ్యత ఉందని, దేశంలో మాట్లాడే భాషల్లో అగ్రగామిగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆనందమ్మ అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన బాలికలు బంజారా వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నారు.ఇక్కడ ఉపాధ్యాయుడిగా పనిచేసి పదోన్నతిపై గ్రేడ్ వన్ హెచ్ఎంగా గొరిట ఉన్నత పాఠశాలకు వెళ్తున్న రాజశేఖర్‌రెడ్డిని ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనర్సి ంహ్మారెడ్డి, రేవతి, పద్మావతి, శ్రీలేఖలతో పాటు హిందీ ఉపాధ్యాయులు లక్ష్మణ్‌నాయక్, జ్యోతి, రూప ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కంచె ఏర్పాటు..



ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఏర్పాటుచేసిన కంచె

- వార్త కథనానికి స్పందన
- హర్షం వ్యక్తం చేస్తున్న గౌరీశంకర్ కాలనీవాసులు

**జడ్చర్ల సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని గౌరీ శంకర్ కాలనీలో కంచె లేకుండా ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద చిన్నారులు ఆడుకుంటూ ఉన్న దృశ్యాలను **"ప్రమాదం పై పట్టింపేది"** అనే శీర్షికన ప్రచురించింది. ఈ క్రమంలో ఎట్టకేలకు అధికారులు స్పందించారు. మున్సిపల్ అధికారులు విద్యుత్ శాఖ అధికారుల కో సమాచారం ఇవ్వడంతో ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. చుట్టూ పాఠశాలలో ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందేవారు. విద్యుత్ అధికారులు కంచ ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దళిత, బహుజన సంఘాల నిరసన

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు15,ప్రభాతవార్త:** లంబాడా బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు నిరాధారమైన ఆధారాలను చూపిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినందున వారికి వ్యతిరేకంగా మహబూబ్నగర్ లో లంబాడీల ఆత్మ గౌరవ ర్యాలీతోపాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అంతకముందుఆదివాసి గిరిజన లంబాడా/బంజారా జేసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరాస్తా వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడ/బంజారా నాయకులు మాట్లాడుతూ..ఖబర్దార్ సోయం బాబురావు తెల్లం వెంకట్రావు ఆదివాసి గిరిజన జాతి తెగల మధ్య చిచ్చుపెట్టే విధంగా మీ స్వార్థ ప్రయోజనాల కోసం గిరిజన తెగల మధ్య విచ్ఛిన్నం చేయాలనుకుంటే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆదివాసి గిరిజన లంబాడా/ బంజారా జేఏసీ చైర్మన్ సభవత్ అంతిరామ్ నాయక్, కో చైర్మన్ నారాయణ్ నాయక్, రామావత్ శేఖర్ నాయక్ , కెలావత్ శేఖర్ నాయక్ ,రాజునాయక్, గోవర్ధన్ నాయక్,ఎల్‌హెచ్‌పీఎస్ మూడావత్ రామునాయక్,చందర్ నాయక్ , యాదగిరి నాయక్, గిరిజన సేవా సంఘం మహబూబ్నగర్ జిల్లా కోశాధికారి కిషన్ పవర్, ఉపాధ్యక్షులు తిరుపతి నాయక్, ఏబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు దేవావాత్ పరశురాం నాయక్, గిరిజన నాయకులు షరావత్ రాజేష్‌నాయక్,రుదావత్ రమేష్‌నాయక్, డీఎల్‌హెచ్ఎస్ఎస్ దేవావాత్ రాజు నాయక్, మహబూబ్నగర్ జిల్లా గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శి.గంగారాం నాయక్ గిరిజన విద్యార్థి సేవా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రామావత్ రవి రాథోడ్, రీ.సూర్యా నాయక్, గోర్ సిక్వాడి లీ.సంతోష్ చౌహాన్, రి.రవీందర్, రామావాత్ శ్రీకాంత్ రాథోడ్ , మూడావత్ చందు చౌహాన్ మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సన్మానం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ విద్యుత్ కార్యాలయంలో ఇంజనీర్స్ డే సందర్భంగా లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యుత్ డిఈ శ్రీధర్ శెట్టి, ఏడిఈ శంకరయ్య, ఏఈలు శ్రీనివాస్, మేఘనాథ్, జానకిరామ్,వెంకటేష్, వసంత, అంకిత,రమణి తదితరులను క్లబ్ అధ్యక్షులు చిగుల్లపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు చిగుల్లపల్లి శ్రీధర్ పలువురు ఇంజనీర్ల సేవలను ప్రశంసించారు. సమాజ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర అపూర్వమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కలిమిచర్ల గోపాల్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, పోల రాజేందర్, జూలూరు సత్యం, పూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని

## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేద్దాం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** ఈ నెల 17న భారత ప్రధాని మోడీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని బిజేవైఎం జిల్లా కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి పిలుపునిచ్చారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా నరేంద్ర మోడీ గారి 75 వ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని కల్వకుర్తి బస్ డిపో ఎదురుగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో నరేంద్ర మోడీ అభిమానులు, మేధావులు విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు, అన్ని రంగాల వారు కూడా రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఒకరికి సహాయం చేసిన వారిగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ శాఖ అధ్యక్షులు బాబీ దేవ్, బిజెపి మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు అభిలాష్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు అంజన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి నప శివ, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు పానుగంటి శివ,బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ రాజశేఖర్, వెంకటేష్, అరవింద్ రెడ్డి, లక్ష్మినరసింహ, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఉప్పునుంతల, సెప్టెంబరు15 ప్రభాతవార్త:** మండలంలోని మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు ఆధ్వర్యంలో వైష్ణవ కృష్ణ అష్టమి, నవమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మొల్గర గ్రామానికి చెందిన మదన్ మోహన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాలువ గోవర్ధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి అంతటి శేఖర్‌గౌడ్,కట్ట శ్రీనివాస్ రెడ్డి, పాతుకుల రామచంద్రయ్య, రామ్ సింగ్, పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాపై అపోహలు వద్దు

**భూత్పూర్,సెప్టెంబర్ 15,ప్రభాతవార్త:** రాష్ట్రంలో యూరియా సరఫరాపై కొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి అపోహలను రైతులు నమ్మవద్దని భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ స్పష్టం చేశారు.యూరియా పంపిణీ బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్న సంగతి రైతులు గమనించాలని,రామగుండం ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ నుంచి కొన్ని నెలలు యూరియా సరఫరా కాకపోవడంతో కృత్రిమ కొరత ఏర్పడిందని నవీన్‌గౌడ్ పేర్కొన్నారు.సోమవారం నవీన్‌గౌడ్ భూత్పూర్‌లో మీడియాతో మాట్లాడుతూ రైతులు ఒక్కసారిగా ఎరువుల దుకాణాల వద్ద ఎగబడి గుంపులు,గుంపులుగా చేరడంతో హల్‌చల్ కన్పించిందని,దీన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ గోరంతను కొండంతలుగా చేశారని విమర్శించారు.మరో వారం,పదిరోజుల్లో యూరియా సమస్య సమసిపోతుందన్న ఆశాభావాన్ని నవీన్‌గౌడ్ వ్యక్తం చేశారు.ప్రస్తుతం సింగిల్ విండో,రైతు ఆగ్రోసేవా కేంద్రం,మన గ్రోమోర్ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తోందని,రైతులు నిగ్రహాన్ని పాటించి యూరియాను పట్టుకెళ్లాలని నవీన్‌గౌడ్ సూచించారు.

## ఫిర్యాదులను చట్టపరంగా పరిష్కరించాలి

### నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన 15 ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా చట్టపరంగా వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత పోలీస్ అధికారులకు నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడంలో పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం టెక్నాలజీతో పాటు సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందించాలి : ఎస్పీ

**దామరగిద్ద, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. దామరగిద్ద పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న తిమ్మారెడ్డి ఏఎస్ఐగా పదోన్నతి పొందడం జరిగింది. సోమవారం ఉదయం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్పీకి కార్యాలయంలో పూలమొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ చేతుల మీదుగా పదోన్నతి పొందిన తిమ్మారెడ్డికి వన్‌స్టార్‌ను అలంకరించి అభినందనలు తెలియజేసారు. ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా,నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీసులు అండగా నిలవాలని తెలిపారు. ఏఎస్ఐగా పదోన్నతి పొందిన తిమ్మారెడ్డి నాగర్‌కర్నూలు జిల్లాకు బదిలీ అయ్యారు. అదనపు ఎస్పి రియాజ్ హుల్ హక్ పాల్గొన్నారు.

# పరిశుభ్రత, పచ్చదనం కోసం యువత ముందుండాలి

**-పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో సామాజిక స్ఫూర్తిని పెంపొందించాలి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్15 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యం పరిశుభ్రతపై పెంపొందించాల్సిన అవసరం ఉందని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. సోమవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో సికింద్రాబాద్ కస్తూర్బా గాంధీ డిగ్రీ మరియు పీజీ కళా శాల విద్యార్థినిలు తూడుకుర్తి గ్రామంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో విద్యార్థులకు, గ్రామస్తులకు పరిశుభ్రత, జంతువుల నుంచి వచ్చే వ్యాధులు, సేంద్రియ వ్యవసాయం, ప్లాస్టిక్ వినియోగంపై నిర్వ హించిన అవగాహన కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత భారతం వైపు ప్రయాణంలో భాగంగా, విద్యార్థుల్లో సమాజం పట్ల సేవభావనను పెంపొందించడం, ప్రజల సమస్యలపై అవగాహన కల్పించడం, సున్నితత్వాన్ని అభివృద్ధి చేయడం, గ్రామాల శక్తివంతీకరణకు వాటిని ప్రేరేపించడం ముఖ్యమైన లక్ష్యాలను నిర్దేశించుకొని ప్రజలకు అవగాహన కల్పించేందుకు తూడుకుర్తి గ్రామాన్ని ఎంచుకొని గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు సికింద్రాబాద్ కస్తూర్బా గాంధీడిగ్రీ కళాశాల విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక బాధ్యతలు, పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన కల్పించడం ప్రస్తుత తరుణంలో ఎంతో అవసరమని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిం చేందుకు గ్రామస్థాయిలో విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామాల్లో రైతులు సేంద్రియ వ్యవసాయం ద్వారా పంటలు పండించుకునేలా అవగా హన కల్పించుకోవాలన్నారు.ఈ కాలంలో ముఖ్యంగా ఎరువుల వినియోగం విపరీతంగా పెరిగిందని,ఎరువుల వాడకం వల్ల భూ సారం పూర్తిస్థాయిలో దెబ్బతిని ఆశించిన స్థాయిలో దిగుబడిని పెంపొందించుకునేందుకు ఆటంకం కలిగిస్తుందని, అందుకు అను గుణంగా సేంద్రియ వ్యవసాయం చేపట్టాలని అందుకు విద్యా ర్థులు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాల ద్వారా పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అంతకుముందు కస్తూర్బా గాంధీ డిగ్రీ కళాశాల విద్యార్థినీలు నాటకాల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. డీఈఓ రమేష్ కుమార్, ఎంపీడీఓ,ఎంపీఓ భరత్, ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘు, గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# యూరియా కోసం అన్నదాతలకు తప్పని తిప్పలు

**■ గంటల తరబడి క్యూలో నిలుచున్న రైతన్నలు**



యూరియా కోసం క్యూలైన్లలో రైతులు

**నవాబుపేట, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** యూరియా బస్తాల కోసం అన్నదాతలకు తిప్పలు తప్పడం లేదు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిల్చున్నారు. యూరియా వేయక ఎర్రబారుతున్న పొలాల పంటలను దక్కించుకోవడానికి రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారు.ఇబ్బందులు పడుతున్న రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భారీ క్యూలైన్‌లో మహిళలు, వృద్ధులు రైతన్నలు ఏరియా బస్తాల టోకెన్ల కోసం అవస్థలు ఎదుర్కొన్నారు. టోకెన్లు ఇచ్చిన రైతులకు కూడా యూరియా బస్తాలు అందజేయలేదని టోకన్లు అధికంగా ఇచ్చి చాలీచాలని యూరియా కనీసం సగం మందికి కూడా ఇవ్వకపోవడంతో రైతులుఆగ్రహానికి గురవుతున్నారు. సాయంత్రం 7 గంటల వరకు రైతులు యూరియా గోదాం దగ్గర ఎదురుచూస్తూ పడిగాపులు కాసారు. అధికారుల పట్ల అసహనం వ్యక్తం చేశారు. మిగిలిన తుకాలకు యూరియా బస్తాలు ఎప్పుడు ఇస్తారని బస్తాలు లేనిదే టోకెన్లు ఎందుకు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఏబీవీపీ ధర్నా



ఎబివిపి నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం పాలమూరు జిల్లా కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ పాలమూరు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు తెలంగాణ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ మాట్లాడుతూ ఇప్పటికి రాష్ట్రం అంతటా దాదాపు 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు బోల్డంత కష్టాలు పడ్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ డబ్బులు రాకపోవడంతో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి పెంచి, బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారు. అప్పులు తెచ్చి కాలేజీలు నడవలేమంటూ పరీక్షలకే బహిష్కరిస్తున్నారు. చివరికి మోసపోతున్నది మాత్రం నిరపరాధ విద్యార్థులే" అని ఆయన మండిపడ్డారు. సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కాలేజీ చుట్టూ తిరుగుతూ అవమానాలు ఎదుర్కుంటున్నారు. గత ప్రభుత్వం విద్యార్థుల్ని పట్టించుకోలేదు, అందుకే ప్రజలు దించేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్య వైఖరి చూపుతోంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమే అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే రిలీజ్ చేయకపోతే ఏబీవీపీ రాష్ట్రం అంతా పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుంది. అవసరమైతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కన్వీనర్ సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివసాగర్, నగర కార్యదర్శి శివ ప్రసాద్, శివరాం, శ్రీకాంత్,నరేష్, చరణ్, నవీన్, సిద్దు, టిల్లు, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ పెంపేది?

**తహసీల్దార్ కార్యాలయం ఎదుట దివ్యాంగుల ధర్నా**



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దివ్యాంగులు

**దేవరకద్ర, సెప్టెంబరు15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా తప్పించుకునే ధోరణి ప్రదర్శిస్తుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారంలోకి వస్తే వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలకు పెన్షన్ రెట్టింపు చేసి 4016, దివ్యాంగులకు 6016 చొప్పున ప్రతి ఇంట్లో అర్హులైన ఇద్దరికీ అందజేస్తామని ప్రకటించి, ఇప్పుడు విస్మరించడంపై ఆయా వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుందని బోర్ర బిక్షపతి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, సోమవారం దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధికారి ప్రతినిధి బిక్షపతి మాదిగ, వీహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి నరేందర్ మాట్లాడుతూ వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, బీడీ కార్మికులకు, గీతా కార్మికులకు, 15000 పెన్షన్ వెంటనే పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనేవికలాంగులకు 4000 నుండి 6000 చేయిత పెన్షన్దారులకు 2000 నుండి 4000 ఇస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు గడిచిపోయిన ఇప్పటి వరకు వారికిపెన్షన్ పెంచలేదని విమర్శించారు. పెన్షన్ పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి తీరుకు నిరసనగా సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి వీహెచ్ పిఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహించి, ధర్నా చేపట్టారు. వెంటనే పెన్షన్ పెంచాలని, ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని దేవరకద్ర తహసిల్దార్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పారిజాత, విహెచ్ పి ఎస్ మండల ఇన్చార్జి వెంకటేష్, మండల అధ్యక్షులు శ్రీలక్ష్మి, జిల్లా నాయకురాలు రజిత, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో మురుగునీటి సమస్యను పరిష్కరించాలి



ధర్నా నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

**అయిజ సెప్టెంబర్ 15,ప్రభాతవార్త;** మున్సిపాలిటీలోని పలు వార్డులలో మురుగునీటి సమస్యను పరిష్కరించాలంటూ సోమవారం అఖిలపక్షం నాయకులు స్థానిక ప్రజలతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ నుండి ర్యాలీగా వెళ్లి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం కార్యాలయం ఆవరణలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం పడిందంటే చెరువులను తలపిస్తూ కాలనీలంతా మునిగి తేలుతుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి డ్రైనేజీలు నిర్మించి మురుగనీటి సమస్యను పరిష్కరించాలని మొరపెట్టుకున్న వాటిని పరిష్కరించే దిశలో మున్సిపల్ కమిషనర్, వారి సిబ్బంది ఎలాంటి ఆలోచనలు గాని ఆచరణ గాని పెట్టడం లేదని దీంతో ప్రజలతో కలిసి ధర్నా నిర్వహించామని తెలిపారు. అలాగే గత సంవత్సరాల నుండి మున్సిపాలిటీ అభివృద్ధి మాత్రం శూన్యంగానే ఉందని పట్టణంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించేంతవరకు తాము పలు విధాలుగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అధికారులు హెచ్చరించారు. పై అధికారులు ప్రజాప్రతినిధులు దీనిపై దృష్టి కేంద్రీకరించి పట్టణంలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకటరాములు,ఇండియన్‌రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుహెయిర్ ,సిటిజెన్ ఫోర్ సభ్యులు ఆంజనేయులు ,బిజెపి నాయకులు మెడికల్ తిరుమలరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కురువ పల్లయ్య, రంగు మద్దిలేటి,ప్రజాసంఘాల నాయకులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## దీక్ష విరమించిన రైతులు



**దామరగిద్ద, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల పరిధిలోని కానుకుర్తి గ్రామంలో నారాయణపేట కొడంగల్ భూనిర్వాసితులు గత 45 రోజులుగా భూ పరిహారం పెంచాలని దీక్ష చేసిన స్పందించిన ప్రభుత్వం 20 లక్షలు పెంచి ఇస్తుంది. మాజీ డిసిసి అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి దీక్ష శిబిరానికి చేరుకొని భూనిర్వాసితుల రిలే నిరాహార దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా రైతులు శివకుమార్‌రెడ్డికి, ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. భూ నిర్వాసితులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుతో అద్భుతాలు

### - ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య

**జడ్చర్ల,సెప్టెంబరు15,ప్రభాతవార్త:** జడ్చర్లలోని డాక్టర్ బి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టిఎస్ కే సి వారి ఆధ్వర్యంలో ఐబీఎం ఎడ్యునెట్ వారి సహకారంతో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ విభాగము సంయుక్త సారథ్యంతో "ఎమర్జింగ్ ఏఐటెక్నాలజీస్" అనే అంశంపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సుకన్య కృత్రిమ మేధస్సు ఎన్నో అద్భుతాలు సాధించడంలో సహకరించే ఒక మంచి ఉపకరణంగా అభివర్ణించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. శ్రీనివాసులు మాట్లాడుతూ కృత్రిమ మేదస్సు మానవ మేధస్సు కన్నా అతి వేగంగా పనిచేస్తుందని, కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయడానికి ఉపయోగకరమని తెలిపారు. ఐబీఎం మాస్టర్ ట్రైనర్ పి. అజయ్ కుమార్ విద్యార్థులకు సంస్థ వారు అందిస్తున్న వివిధసర్టిఫికెట్ కోర్సులను వివరించారు. కార్యక్రమంలో కృత్రిమ మేధస్సు ఏర్పాటు కాలము నుండి నేటి ప్రస్తుత పోటీ ప్రపంచంలో పరిణామక్రమాన్ని వివరించారు. వివిధ రంగాలలో విద్యా వైద్యం సాంకేతిక రంగాలలో కృత్రిమ మేదస్సు ఏ విధంగా కీలకపాత్రను పోషిస్తుందో తెలియజేశారు. డాఒక రోజు వర్క్ షాప్‌కు బి నాగలక్ష్మి టిఎస్ కే సి కోఆర్డినేటర్ కన్వీనర్‌గా వ్యవహరించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ ఇన్చార్జ్ జయలీల, వెంకట్‌రెడ్డి, వనిత, సౌమ్య, ఫాతిమా, శంకర్, టి ఎస్ కే సి మెంటర్ వీర ప్రతాప్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎతున్న ప్రిన్సిపాల్ సుకన్య

## వరల్డ్ క్లాస్ ఇంజనీర్ విశ్వేశ్వరయ్య

- **పాలమూరు విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ శ్రీనివాస్**
- **పీయూలో ఘనంగా ఇంజనీర్స్ డే**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు15,ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం అకాడమిక్ బ్లాక్ సెమినార్ హాల్లో ఇంజనీర్స్ డే కార్యక్రమం ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మోక్షం గుండం విశ్వేశ్వరయ్య 1861 లో కర్ణాటకలో జన్మించి, పూణేలో ఇంజనీరింగ్ పూర్తి చేసి, బ్రిటిష్ కాలంలో ఇంజనీర్ గా పని చేశారని గుర్తుచేశారు. మోడ్రన్ మైసూర్, బెంగళూరు నగరాన్ని రక్షించే విధంగా వాటర్ ప్రాజెక్ట్స్‌ను నిర్మించారని,వరల్డ్ క్లాసు ఇంజనీర్‌గా తెచ్చుకున్నారు అన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు మాట్లాడుతూ మోక్షగుండం హైదరాబాదు మూసి నది నిర్మాణము ప్రత్యేకంగాతెలంగాణకు అద్భుతమైనప్రాజెక్టులు నిర్మించి ఇచ్చారన్నారు. నిజాం కాలంలో హైదరాబాదులో తాగునీటి ప్రాజెక్టులు డ్రైనేజీ వ్యవస్థ నిర్మించడంలో విశ్వేశ్వరయ్య పాత్ర కీలకమన్నారు. అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రిన్సిపల్ ఇంజనీరింగ్ కాలేజ్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య ప్రపంచ నెంబర్ వన్ ఇంజనీర్‌గా గుర్తింపు పొందారని, నేటి విద్యార్థులు మంచి ఇంజనీర్స్‌గా పేరుతెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ సిఎస్సి, ఇంజనీరింగ్ డేటా సైన్స్ డేటా, ఇంజనీరింగ్‌ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ మిషన్ లెర్నింగ్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన కిసాన్ సంఘం సభ్యులు

**నారాయణ పేట, సెప్టెంబరు15 ప్రభాతవార్త:** నారాయణపేట భూనిర్వాసితుల పట్ల న్యాయం జరిగేలా కృషి చేస్తున్న సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డిని భారతీయ కిసాన్ సంఘం మక్తల్,నారాయణపేట, కొడంగల్ వారు శాలువాతో సత్కరించింది. భూమి కోల్పోయే రైతులకు ఒక్క ఎకరానికి 14 లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించగా రైతాంగం అభ్యంతరం తెలిపింది. రైతుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పర్ణికమ్మ, మంత్రి శ్రీహరి, శివకుమార్ రెడ్డి రైతుల తరఫున ఒక్క ఎకరానికి 20 లక్షలు చెల్లించేందుకు ఒప్పించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి పటేల్, నగర అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథ్‌రెడ్డి, సింగారం నరసింహులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి,గందే చంద్రకాంత్, మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.రైతులు మాట్లాడుతూ -69వ జీవో ద్వారా సాగునీరు తాగునీరు అందించే ఎత్తిపోతల పథకం పనులు ఇకపై ఆలస్యం చేయకుండా ప్రారంభించిపూర్తి చేయాలనివిజ్ఞప్తి చేశారు. ప్రాజెక్ట్ పూర్తి అయితే ఈ ప్రాంత రూపురేఖలు మారిపో తాయని రైతుల ఆర్థికాభివృద్ధికి ఇది పెద్ద అవకాశం అవుతుందని అభిప్రాయపడ్డారు.

## బాల్య వివాహాలను అరికట్టేందుకు మేము సైతం

**ఊట్కూర్, సెప్టెంబరు15 ప్రభాతవార్త:** బాల్య వివాహలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరు నడుం బిగించాలని, బాల్యవివా హాలు లేని భారత్ దేశంగా చూడడమే మనందరి లక్ష్యం కావాలని విజన్ సంస్థ డైరెక్టర్ వంగరీ కైలాస్ అన్నారు. సోమవారం మండలంలోని బిజ్వార్ గ్రామంలోనీ అంబాత్రాయ క్షేత్రంలో యాక్సెస్ టు జస్టిస్ వారి సౌజన్యంతో అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆలయాల్లో ప్రాంగణంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయానా మాట్లాడుతూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, విజన్ సంస్థ ఆధ్వర్యంలోగత మూడు రోజులుగా బాల్య వివాహాల నిర్మూలనపై జిల్లా వ్యాప్తంగా అన్ని దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో బాల్య వివాహ నిరోధక చట్టంపై, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వొచ్చు అని తెలిపారు. బాల్య వివాహాల అంతం కోసం గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్రతిజ్ఞ వారోత్సవాల్లో బాగంగా అవగాహన కల్పిస్తున్న విజన్ సంస్థ డైరెక్టతెలిపారు.ఎవరైనా చట్టానికి విరుద్ధంగా బాల్య వివాహాలు లక్ష రూపాయల జరిమానా, రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ రవికుమార్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ అశోక్,రమేష్, శైలజ,స్వప్న, ఆలయాల మత పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎస్. జి.ఫ్.అర్బన్ క్రీడా పోటీలు ప్రారంభం

**జడ్చర్ల,సెప్టెంబరు15,ప్రభాతవార్త:** ఎస్.జి.ఎఫ్- 2025 జడ్చర్ల మండల టోర్నమెంట్, అర్బన్ సెలక్షన్స్ జెడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ బాదేపల్లి క్రీడా ప్రాంగణంలో అండర్ -17 బాలురు బాలికలు, అండర్-14 బాలురు బాలికలు కబడ్డీ , ఖోఖో వాలీబాల్ క్రీడలు ప్రారంభించారు. జడ్చర్ల మండల విద్యాధికారి మంజులా దేవి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్, శారదా భాయ్,సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు రామ్ కళ్యాణ్ జి,వడెన్న, జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ బాదేపల్లి ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ,బాయ్స్ బాదేపల్లి సీనియర్ ఉపాధ్యాయులు గోపాల్, శంకర్ నాయక్, సునీల్, యుగంధర్, శంకర్ బాబు హాజరయ్యారు. విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించాలని ఎంఈవో మంజులాదేవి ఆకాంక్షించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీదేవి, విజయ్ ప్రసాద్, సందీప్, ప్రశాంతి, ఖాజా,బన్నీ రాజ్, సుస్మిత్, బాలరాజు ,స్వామి, కళ్యాణ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తూడుకుర్తి గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు పొందు నిర్మిస్తున్న ఇంటి వద్ద పనుల పురోగతిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ గ్రామంలోని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుంటూ, మొత్తం ఎన్ని ఇండ్లు మంజూర య్యాయి, ఇప్పటివరకు ఎన్ని ఇండ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయి, వాటి పురోగతి ఏ దశలో ఉందనే వివరాలను సేకరించారు. ఇప్పటి వరకు నిర్వహించిన పనుల మేరకు లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేసిందని, లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచిస్తూ, ఆలస్యం చేయకుండా సమయానికి ఇండ్లను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే ప్రతి దశలో పనుల పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం తప్పనిసరి అని అధికా రులను ఆదేశించారు. దీనివల్ల లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం నుండి అవసరమైన నిధులు దశలవారీగా విడుదలవుతాయని తెలిపారు. నిర్మాణ పనుల పురోగతి వారిగా ఆన్లైన్లో నమోదు చేసి, లబ్ధిదారులకు నిర్మాణపనుల స్థాయిల వారిగాప్రభుత్వం నుండి డబ్బులు విడుదలయ్యేలా చూడా లని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఇప్పటివరకు నిర్మాణ పనులకు అయినా ఖర్చు వివరా లను ఇంటి యజమానిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ నిర్వహించాలన్నారు. గ్రామంలో ప్రతి లబ్ధి దారుడునాణ్యతతో గృహాన్ని నిర్మించుకోవడానికి ప్రభుత్వ సహకారం అందుతుందని, అధికారులు తరచూ పరిశీలనలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## చిక్కిన.. చిరుత

మొదటి పేజీ తరువాయి భాగం..

రాకపోకలు నిలిపివేసి, పోలీసుల సహకారంతో ప్రాంతాన్ని సురక్షితం చేశారు. వెటర్నరీ వైద్యుడిని పిలిపించి చిరుతను పరిశీలించగా, కేజ్లో తన్నుకోవడం వలన స్వల్ప గాయాలు ఉన్నట్లు గుర్తించారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు సిబ్బంది ట్రాక్టర్ సహాయంతో కేజ్ ను కొండపై నుంచి కిందికి తీసుకువచ్చి, మధ్యాహ్నం 2:30 గంటలకు డీసీఎం వాహనంలో ఎక్కించి నెహ్రూ జూలాజికల్ పార్క్, హైదరాబాద్కు సురక్షితంగా తరలించారని తెలిపారు. అక్కడ చిరుతకు వైద్య చికిత్స కల్పించి దగ్గరలో ఉన్న అటవీ ప్రాంతంలో చిరుతను వదిలి వేస్తారని ఆయన వెల్లడించారు.

## అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికై మంత్రి ఇల్లు ముట్టడి

మొదటి పేజీ తరువాయి భాగం..

చేస్తున్నది. ఇందులో భాగంగా ప్రీ ప్రైమరీ, పిఎం శ్రీవిద్య పేరుతో ఐదు సంవత్సరాల లోపు పిల్లల ను విద్యాశాఖకు అప్పగిస్తూ నిర్ణయం చేసింది. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల, మక్తల్ ప్రాజెక్టు అధ్యక్షురాలు డి విజయలక్ష్మి, మక్తల్ మండల కార్యదర్శి రాధిక, జిల్లా నాయకురాలు గిరిజ, రామలింగమ్మ, మల్లమ్మ, కే చంద్రకళ, శ్రీలత, వెంకటమ్మ, శోభారాణి, మంజుల, వెంకటమ్మ, బసవలింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జూరాలకు పెరుగుతున్న వరద

మొదటి పేజీ తరువాయి భాగం..

టీఎంసీలకు 208.2841 టీఎంసీలకు చేరింది. జలాశయానికి జూరాల నుంచి 45704 క్యూసె క్కులు, సుంకేసుల నుంచి 26874క్యూసెక్కులు, హంద్రీ నుంచి 3750క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయంలోని ఎడమ, కుడి విద్యుదుత్పత్తి కేంద్రాలకు 66,234 క్యూసెక్కులు విడుదల చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలకు చదరంగం బోర్డుల పంపిణీ



చెస్ బోర్డులు అందజేస్తున్న మంత్రి డా. వాకిటి శ్రీహరి

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని 314 చెస్ బోర్డులను అన్ని ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ యువజన శాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి, పాలమూరు ఎన్నారై ఫోరం చెస్ నెట్వర్క్ టీం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సు, ఆలోచనా శక్తి పెంపొందించడానికి చదరంగం ఆట ఎంతో ఉపయుక్తం. పాలమూరు ఎన్నారై ఫోరం మంచి కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం చదువుతో పాటు క్రీడా రంగానికి పెద్దపీట వేస్తోంది. ఇలాంటి మరిన్ని సత్కార్యాలు ముమ్ముందు జరగాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. చదరంగం బోర్డులను సమకూర్చిన బద్రీనాథ్‌ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలమూరు ఎన్నారై ఫోరం కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి, మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ రవి, నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి అనిల్ గౌడ్, నాగేంద్రయ్య, నారాయణపేట ఫార్మర్ శ్యామ్, విభూషణ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**వెల్దండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌ండ్డి అన్నారు. వెల్దండ గ్రామానికి చెందిన జంగిలి సునీతకు మంజూరైన రూ.17 వేల చెక్కును రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివా సరెడ్డి సోమవారం జంగిలి ఆనంద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పథకాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు శేఖర్, నాగులు నాయక్, మాజీ ఎంపిటిసి జ్యోతి నిరంజన్, మాజీ ఉపసర్పంచ్లు జంగిలి నిరంజన్, నరసింహ, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, జోగయ్య, ఈదులపల్లి శ్రీనివాస్, జోగు రవి, ఎంఎస్ గౌడ్, భీమయ్య గౌడ్, రమేష్, రాజు, వెంకట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్లుజె(ఐజెయు) చైర్మన్ కృషి శ్లాఘనీయం

### - ఐజెయు భూత్పూర్ మండలశాఖ అధ్యక్షుడు గొడుగు వెంకటయ్య

**భూత్పూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడెమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి చొరవ, కృషి శ్లాఘ నీయమని టీయూడబ్లుజె(ఐజెయు) భూత్పూర్ మండల శాఖ అధ్యక్షుడు, జిల్లా మహాసభల కమిటీ సభ్యుడు గొడుగు వెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడెమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక చొరవ, కృషితో వారం రోజులలో రెండుమార్లు తెలంగాణ రాష్ట్ర సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జర్నలిస్టుల సమస్యల పరిష్కా రానికి సంబంధిత అధికారులతో రెండు దఫాలుగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం దిశగా అడుగులేయడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యల పరిష్కారంతో పాటు వృత్తిపరమైన కమిటీల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించడం పట్ల పాలమూరు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐజెయూ జర్నలిస్టు సోదరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాల జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆహర్నిశలు శ్రమిస్తున్న యూనియన్ రాష్ట్రకార్యదర్శి మధుగౌడ్‌తో పాటు మహాసభల పాలమూరు జిల్లా కమిటీ కన్వీనర్ విజయరాజుల శ్రమ ఎంతో ఉందని గొడుగు వెంకటయ్య పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఆహర్నిశలు శ్రమించే రాష్ట్రకార్యదర్శి మధుగౌడ్ నేతృత్వంలో విజయవంతంగా ముందుకు దూసు కు వెళ్లే టీయూడబ్లుజె(ఐజెయు)లో ఇంకా సభ్యత్వం తీసుకొనని జర్నలిస్టులు ఐజెయులో సభ్యుడిగా కొనసాగేందుకు టీయూడబ్లుజె(ఐజెయు)లో వెంటనే సభ్యత్వం తీసుకో వాలని కమిటీ సభ్యుడు గొడుగు వెంకటయ్య కోరారు.

## ముస్తాపేట్‌లో నీటి ఎద్దడి

**దామరగిద్ద, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల పరిధిలోని ముస్తాపేట గ్రామంలో ప్రతి 15 రోజులకొకసారి నీటి సమస్య వస్తుంది. రెండు పబ్లిక్ మోటార్లు ఉన్నాయి కానీ ప్రజలకు అందు బాటులో ఉండటం లేదు. కేసీఆర్ హయంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీళ్ళు రాకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఇప్పటికైనా గ్రామ అధికారులు చొరవ తీసుకొని రెండు పబ్లిక్ మోటార్లు కనెక్షన్ సరిచేసి వాటర్ ట్యాంక్ నింపితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్న గ్రామస్తులు

# కార్మికుల పేర్లతో కాంట్రాక్టర్ దోపిడీ

**కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంట్రాక్టర్**

**వచ్చే అరకొర వేతనాల్లోనూ కోత పెడుతున్న వైనం..**

**ఏళ్ల తరబడి పిఎఫ్, ఈఎస్ఐ జమ చేయని కాంట్రాక్టర్**

**కాంట్రాక్టర్‌తో ముప్పుందని పలుమార్లు కార్మికులు విన్నవించిన పట్టించుకోని అధికారులు**

**ప్రతినెల 148 మంది పనిచేస్తున్నట్లు చూపిస్తూ...**

**నిధులను స్వాహా చేస్తున్న ఏజెన్సీ ?**

**మూడేళ్లుగా నడుస్తున్న తతంగానికి సూత్రధారులు ఎవరు?**

**నిధులను స్వాహా చేస్తున్న ఏజెన్సీపై ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అఖిలపక్ష నాయకులు**



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న అఖిలపక్ష నాయకులు





**వనపర్తి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** అబద్దాన్ని ఎక్కువ రోజులు దాయలేమన్న... నిజం ఎప్పటికైనా బయటపడుతోంది అనే చందంగా వనపర్తి జనరల్ ఆస్పత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పేరిట కాంట్రాక్టర్ దోపిడీ చేస్తున్న నిజం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనపై ప్రజావాణిలో అఖిలపక్ష నాయకులు ఫిర్యాదు చేస్తే జిల్లాలో సోమవారం హాట్ టాపిక్‌గా మారింది. ఈ విషయంపై జిల్లాలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో పాటు అధికారుల్లో చర్చనీయాంశమైంది.

**కాంట్రాక్టర్‌తో అధికారులు కుమ్మక్కయ్యారా...?**

ప్రభుత్వాసుపత్రిలో ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా ఉన్న వాళ్ళందరూ నిరుద్యోగులే.. జీవనోపాధి కోసం వారు చెమటోడ్చి కష్టపడు తుంటే... అక్రమ పేర్లతో కాంట్రాక్టర్ దోపిడికి తెగబడుతున్నా రంటే.. అధికారులు కాంట్రాక్టర్ కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ప్రతినెల ఎంతమంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏ విభాగాల్లో పారిశుద్ధ కార్మికులు, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, సూపర్వైజర్లు ఎంత మందిఉన్నారు ఎంతమంది పనిచేస్తు న్నారు... పనిచేసే వాళ్లల్లో..కొందరిని అకారణంగా తొలగించ డం, కొందరు మరణించడంవారికి సైతం విధుల్లో ఉన్నట్లు తప్పుడు హాజరు పట్టికలు నమోదు చేయడం గమనార్హం. రెండేళ్లుగా ఇంచార్జ్ సూపరిండెంట్ గా వ్యవహరిస్తున్న అధికారి అన్ని తెలిసి బిల్లులు చేశారా...? లేదా కాంట్రాక్టర్ తో కుమ్మక్కై చేశారా..?అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నెలకు లక్షల్లో అవకతవకలు జరుగుతున్న.. మూడేళ్ల కాలం నుంచి ఎంత జరిగిందో.. అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**ఆ కాంట్రాక్టర్ పై మమకారమేలా...**

సదురు కాంట్రాక్టర్ కొన్ని ఏళ్లపాటు ఇక్కడే తిష్ట వేసి.. ఎవరు అధికారంలో ఉంటే వారిని మచ్చిక చేసుకుని వ్యవహారం నడిపి స్తుంటాడు. అయితే ప్రస్తుతం నడుస్తున్న ఏజెన్సీ పై మొదటి నుంచి అనేక ఆరోపణలు ఉన్నాయి. మెడికల్ కళాశాలలో, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిపై వేధింపులకు గురి చేస్తున్నారని పలుమార్లు కార్మికులు విన్నవించిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. అలాగే కొన్ని సంవత్సరాలుగా పనిచేయని కార్మికుల పేర్లను తొలగించకుండా పనిచేస్తున్నట్లు తప్పుడు నివేదిక తయారుచేసి.. ప్రతి నెల జీతాల తీసుకుంటూ లక్షల్లో దోపిడీ చేసినట్లు బాహాటం గా చర్చ నడుస్తోంది. ఈ విషయంపై అఖిలపక్షం ఐక్యవేదిక నాయకులు ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో విచారించి ప్రజాధనం దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారణ అయితే సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని దోపిడీ చేసిన డబ్బులను రికవరీ చేస్తారా అన్నదానిపై వేచి చూడాల్సిందే.

**విచారణ జరిపి బాధ్యుల పైన క్రిమినల్ కేసులు పెట్టాలి...**

**పి.సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర కార్యదర్శి**



అఖిలపక్ష నాయకులు లేవనెత్తిన ఆరోపణలపై విచారణ జరిపి, బాధ్యుల పైన క్రిమినల్ కేసులు పెట్టాలి. కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం పూర్తిస్థాయి వేతనాలు పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించి, కార్మికులకు న్యాయం చేయాలి.

**నా దృష్టికి రాలేదు...**

**◆జిల్లా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెట్ రంగారావు**

సిబ్బంది జీతాల్లో కోతలు జరుగుతున్నట్లు నా దృష్టికి రాలేదు. నా దృష్టికి వస్తే పరిశీలించి.. ఉన్నత అధికారులకు నివేదిక సమర్పిస్తాను. వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.

# సకాలంలో రుణాలు మంజూరు చేయాలి

### ◆నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:** అర్హులందరికీ సకాలం లో రుణాలు మంజూరు చేయాలనీ, పెండింగ్ పెట్టరాదని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి బ్యాంకర్లకు ఆదేశిం చారు. సోమవారం కలెక్టర్ కార్యలయంలోని కాన్ఫరెన్స్ హాలు లో జూన్ 2025 మాసాంతపు జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వ య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ, వనపర్తి జిల్లాలో ముఖ్యమంత్రి ఆధ్వర్యములో నిర్వహి చిన నిరుద్యోగులకు రుణమేళ కార్యక్రమంలో జిల్లాకు రెండు వేల కోట్ల ఋణ లక్ష్యం కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఇందులో బ్యాంకర్లు ఇప్పటి వరకు ఎంతమందికి రుణాలు మంజూ రు చేయడం జరిగిందని యం.పి. బ్యాంకర్ లను అడుగగా, వారు స్పందిస్తూ ఇప్పటివరకు 250 కోట్లను అందించడం జరిగింద న్నారు. పార్లమెంట్ సభ్యులు వెంటనే స్పందిస్తూ లక్ష్యం మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు అందించాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎంత మందికి రుణాలు అందించారు, ఎన్ని గ్రౌండింగ్ చేశారు, ఎన్ని దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి పూర్తి వివరా లను అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణా లు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో యం.పి. నిధులతో గురు కుల పాఠశాలలు, పాఠశాలల్లో మరుగు దొడ్లు నిర్మించేందుకు 1.54 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని, పంచాయతీ రాజ్ అధికారులు ఇట్టి పనులను అక్టోబర్ మాసాంతం వరకు పూర్తి చేయాలని సూచించారు. అలాగే డిజిటల్‌లైబ్రరీ, స్కిల్ డెవలప్మెంట్ ట్రెనింగ్ సెంటర్ ఏర్పాటుకు యూనియన్ బ్యాంక్ వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు పంట అనుబంధరుణాలు, ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్యా, గృహ రుణాలతో పాటు ఇతర ప్రాధాన్యత రుణా లను అర్హులైన పేద ప్రజలకు మంజూరు చేయాలని సూచించారు. పీఎం విశ్వకర్మ యోజన పథకం క్రింద అర్హులైన లబ్దిదారులకు యూనిట్లను మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ఈ క్వార్టర్ కు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం 85 శాతం లక్ష్యం పూర్తి చేయడం జరిగిందని, అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకుప్రణాళికలు రూపొందించి నిర్ణిత గడువు లోగా రుణాలు మంజూరు చేసి బ్యాంకర్లు వారి లక్ష్యాలను అధిగ మించాలని అన్నారు. రైతులకు పంట, అనుబంధ రుణాలతో పాటు, డైరీ, పౌల్ట్రీ, మత్స్యకారులకు రుణాలను మంజూరు చేయ డం ద్వారా ఆర్థిక ప్రగతి పెరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఎల్ డి ఎం శ్రీనివాస్ రావు, ఆర్.బి.ఐ. ఏ.జి.యం. చేతన్ గవర్కర్, నాబార్డ్ డిడియం మనోహర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి, కలెక్టర్ సంతోష్

# విజయవంతంగా సోహం అకాడమీ రోబోటిక్స్ శిక్షణ శిబిరం

**పెబ్బేరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సోమవారం రోజు సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో రోబోటిక్ ఇన్ అకాడమిక్ కార్య క్రమం కింద వనపర్తి జిల్లాలో తొలిసారిగా ఒకరోజు రోబోటిక్స్ శిక్షణ శిబిరం నిర్వహించడంలో భాగంగా ఈ శిక్షణ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 8,9 తరగతి లకు 72 మంది విద్యార్థులకు కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణలో విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్ ప్రాథమికాలు, సెన్సర్లు, మోటర్లు, రోబోటిక్ సూత్రాలు, హార్డ్వేర్ వినియోగం ప్రాజెక్టు డిజైన్ అండ్ డెవలప్మెంట్ పై ప్రయోగిక పద్ధతిలో బోధించారు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని అకాడమిక్ మానిటర్ అధికారి మహానంది జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ పూర్తి సహకారం అందించారని అకాడమిక్ మేనేజర్ స్వయంగా పాఠశాలలను సందర్శించారు. ఈ శిక్షణ ద్వారా వనపర్తి జిల్లా విద్యార్థులు రాబోయే రోజుల్లో ఇన్నోవేషన్ ఛాలెంజ్లు, వార్షిక రోబోటిక్స్ ఎగ్జిబిషన్లో ప్రతిభ కనపరచడానికి సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమం ఏ ఎం డి సంస్థ సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. సోహం అకాడమీ వ్యవస్థాపకులు కొమరగిరి సహదేవ్ కూడా జిల్లాల్లోని కొన్ని పాఠశాలలను స్వయంగా సందర్శించి విద్యార్థుల ప్రదర్శనలు శిక్షణ ప్రగతిని సమీక్షించారు. సోహం అకాడమీ ఇప్పటివరకు రాష్ట్రంలోని 26 జిల్లాలు 459 పాఠశాలల్లో 87,150 మంది పైగా విద్యార్థులకు రోబోటిక్ శిక్షణ అందించిందని తెలంగాణ రాష్ట్రాన్ని రోబోటిక్స్ విద్యలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో స్నోహ అకాడమీ కీలకపాత్ర పోషిస్తుందని నిర్వాహకురాలు పావని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



రోబోటిక్స్ ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

# శాశ్వత పందిళ్లపై తీగజాతి కూరగాయల సాగు లాభదాయకం

### నాగర్‌కర్నూల్ డివిజనల్ ఉద్యాన అధికారి కన్న జగన్

**తెల్కపల్లి, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** తీగజాతి కూరగాయల సాగుకు శాశ్వత పందిళ్లు ఏర్పాటు చేసుకోవడం ఎంతో లాభదాయకమని నాగర్ కర్నూల్ డివిజనల్ ఉద్యాన అధికారి కన్న జగన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ఉద్యాన శాఖ ద్వారా 50 శాతం రాయితీ పై మంజూరు చేసిన శాశ్వత కూరగాయల పందిళ్లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు చటమోని లింగమయ్య, రాములు శాశ్వత పందిళ్లపై తీగ జాతికి చెందిన బీరకాయ, కాకరకాయ వంటి కూరగాయలను ఉద్యాన శాఖ ద్వారా మంజూరైన శాశ్వత పందిల్లపై ఇద్దరు రైతులు చెరొక ఎక్కరన్నర చొప్పున మూడు ఎకరాలలో బీరకాయ, కాకరకాయ తోటలను సాగు చేయడం ద్వారా మంచి ఆదాయం పొందుతున్నట్లు తెలియజేశారు. మూడు ఎకరాల్లో పందిరి నిర్మాణం కొరకు 7.5 లక్షల ఖర్చు అయ్యిందని అదేవిధంగా సాగు ఖర్చుల కోసం మరొక రెండున్నర లక్షలు కలిపి మొతంగా 10 లక్షలు ఖర్చు అయినట్లు తెలియజేశారు. మొదటి పంటలో సాగు ఖర్చులు రెండున్నర లక్షలు పోగా నికరాదాయం ఎకరానికి రెండు లక్షల చొప్పున ఇప్పటివరకు 6 లక్షల నికర ఆదాయం తీసుకోవడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. సాగుచేసిన కూరగాయలను తెలకపల్లి, నాగర్ కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, బోయినపల్లి వంటి మార్కెట్లో విక్రయిస్తున్నట్లు తెలియజేశారు. శాశ్వత పందిర్లపై తీగజాతి కూరగాయలైనటు వంటి బీర, కాకర, సొర కాయ, పొట్లకాయ, దొండకాయ కాయలను మంచి నాణ్యతతో పండించవని నేల పైన సాగు చేసిన కూరగాయల కన్నా శాశ్వత పందిళ్లపై నాణ్యమైన అధిక దిగుబడి కూడా రెండింతలు వస్తుందని తెలిపారు. ఒక ఎక్కర విస్తీర్ణంలో శాశ్వత 11 పందిరి వేసుకుంటే 50 శాతం రాయితీతో లక్ష రూపాయల సబ్సిడీ కలదు. గరిష్టంగా ఒక రైతుకు రెండున్నర ఎకరాల వరకు సబ్సిడీ మంజూరు చేయబడును. ఆసక్తి కలిగిన రైతులు కూరగాయల పందిళ్ల కొరకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తీర్ణ అధికారి దేవేందర్, రైతులు చట్టమోని లింగమయ్య పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

**లింగాల, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ మహిళా మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని కొత్తకుంటపల్లి గ్రామానికి చెందిన ఇరగొట్టి ఎల్లమ్మ (42) అనే మహిళా గత వారం రోజుల క్రితం లింగాల నుంచి ద్విచక్ర వాహనంపై తన స్వంత గ్రామమైన కొత్తకుంటపల్లికి వెళ్ళే క్రమంలో ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి జారి కింద పడింది. వెంటనే నాగర్ కర్నూలు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్ళగా పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందింది. మృతురాలి కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు. మృతిరాలికి ముగ్గరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**బిజినేపల్లి, సెప్టెంబరు15 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన మాల రాములు కుటుంబానికి గ్రామ యువకులు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. మృతు డి భార్యకు ఐదువేల రూపాయల సహాయం అందించి కుటుం బానికి అండగా ఉంటామంటూ యువకులు శెట్టి రాజేష్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి భరోసా కల్పించారు. భవిష్యత్తులో సైతం కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు. వీరి వెంట జక్కి వీరస్వామి, నాగరాజు, భాను, నరసింహ పాల్గొని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.

## ఉపాధ్యాయుడికి ఆర్థిక సహాయం

**వెల్దండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని కాంప్లెక్స్ సీఆర్పీగా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ అమ్మమ్మ మృతి చెందడంతో మండలంలోని ఉపాధ్యాయులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేసి ఎంఈఓ చంద్రుడు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చంద్రశేఖర్ కుటుంబానికి రూ.65 వేల ఆర్థిక సహాయం అందించారు. అన్ని విధాలుగా అండగాఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కల్వకుర్తి, సెప్టెంబర్15 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో కల్వకుర్తి-నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదివారం రాత్రి 10 గంటల ప్రాంత ంలో తర్నికల్ గ్రామానికి చెందిన కొప్పు సాయిలు (50) రోడ్డు దాటుతున్న సమయంలో కల్వకుర్తి నుంచి నాగర్‌కర్నూల్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఎగిరి పడి అక్కడి కక్కడే మృతిమృతి చెందినట్లుగ్రామస్తులు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తాం

### దేవరకద్ర, కౌకుంట్ల మండలాల అధికారులు

**దేవరకద్ర, సెప్టెంబరు15 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తామని దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాస రావు, కౌకుంట్ల ఎంపీడీవో శివప్రసాద్ అన్నారు. సోమవారం దేవరకద్ర, కౌకుంట్ల, మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాల యాలలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను వారంలోపు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీడీవో శ్రీనివాసరావు, శివప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బలరాం, అంగన్‌వాడి సూపర్‌వైజర్ గీతా కుమారి, కౌకుంట్ల తహసిల్దార్ సుందర్ రాజ్, వివిధశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి

**దామరగిద్ద, సెప్టెంబరు15 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో సోమవారం ముట్టడి చేపట్టారు. వికలాంగులకు రూ.6000, గీత, బీడీ, చేనేత కార్మికులకు, పూర్తిగా కండరాల క్షీణత బాధప డుతున్న వారికి రూ. 15000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొంబాయి రాములు, నరేందర్, వెంకటప్పతదితరులు పాల్గొన్నారు. నాయ కులు మాట్లాడుతూ పేదలు, కార్మికులు, వికలాంగులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి హక్కుగా ఉన్న పెన్షన్లు వెంటనే కొత్తవి మంజూరు చేసి పాతవి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పాఠశాలలో రికార్డులు పరిశీలన

**లింగాల, సెప్టెంబరు 15 ప్రభాతవార్త:** మండలంలోని ధారారం, రాయవరం గ్రామాల పాఠశాలలను ఎంఈఓ బషీర్ అహ్మద్ సోమ వారం సందర్శించారు. పాఠశాలలకు సంబంధించి ఎఫ్ఆర్ఎస్, పిటిఎమ్, విద్యార్థులకు సంబంధించిన పలు రకాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకునాణ్యమైన విద్యను అందించాలని సూచిం చారు. మెను ప్రకారం భోజనం అందించాలని, మధ్యాహ్న భోజ నంపై ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో భోజనంఅందించాలని వంట ఏజెన్సీకి సూచించారు. ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి

**వెల్దండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు బీడీ గీత కార్మికులకు పెన్షన్లు పెంచాలని కోరుతూ సోమవారం తహసిల్దార్ కార్తీక్ కుమార్‌కు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మా ర్పీఎస్ మండల అధ్యక్షులు రాజు మాట్లాడుతూ పెన్షన్లు పెంచాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చి పెన్షన్ దారులకు అండగా నిలవాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి, గెల్వయ్య, పెద్దయ్య, శ్రీను, రమేష్, వెంకటయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## దేవాలయ అభివృద్ధికి విరాళం అందజేత

**వెల్దండ, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవా లయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు 2 విడతగా రూ.1 లక్ష రూపాయల చెక్‌ను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు దేవాలయాల అభివృద్ధి కూడా ప్రజలలో ఆధ్యా త్మిక వాతావరణాన్ని తీసుకొస్తుందనీ, దేవాలయాలు సాంప్రదా యాలకు ప్రతీకలని, వాటి అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి వారి దేవాలయ అభివృద్ధికి ఇచ్చినహామీ మేరకు గత పర్యటనలో మొదటి విడతగా ఆలయానికి గ్రిల్స్ నిర్మాణానికి రూ.1,20,000/- సహకారంతో పాటుగారూ.1,00,000/- చెక్ రూపకంగా అందించారు. దేవాల యాలఅభివృద్ధికి ఎల్లప్పుడూతన సహకారం ఉంటుందని అన్నారు. ఆలయ నిర్వాహకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని శాలువాలు కప్పిగజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు, ఆలయ కమిటీ సభ్యులు శ్యాంపూరి అల్లాజీ, లక్ష్మయ్య, మల్లయ్య, బాలచెంద్రయ్య, మొగులయ్య, ఆంజనేయులు, చెన్నయ్య, కాశయ్య, జంగయ్యలతో గ్రామస్తులు పాల్గొన్నారు.